విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 01, జనవరి 2026

ముందస్తు కానుకగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని లబ్ధిదారులకు జనవరి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను ఒక రోజు ముందుగానే పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. బుధవారం నంద్యాల పట్టణం గోపాల్ నగర్‌లో జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని, ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరైన పింఛన్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని మొత్తం 2 లక్షల 16 వేల మంది పింఛన్‌దారులకు రూ.92 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాన్ని డిసెంబరు 31వ తేదీనే పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదలు, వృద్ధులు,దివ్యాంగులు, వితంతువులు ఆర్థిక భద్రతతో జీవించేందుకు ఈ పింఛన్ పథకం ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు. అనంతరం గోపాల్ నగర్‌కు చెందిన మూరబోయిన రామ తులసమ్మకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ రూ.4 వేల మొత్తంతో పాటు, నూతన సంవత్సరం సందర్భంగా పండ్లు, మిఠాయిలు కిట్, మంచాన్ని జిల్లా కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్నతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోట్ల.. ఇచ్చిన హామీలు ఎక్కడ?

విశాలాంధ్ర - డోన్ రూరల్: స్థానిక ఎమ్మెల్యే కోట్ల ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. బుధవారం స్థానిక నక్కి రామన్న భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో టీడీపీకి ఓట్లు వేయండి డోన్ నియోజకవర్గాన్ని కర్నూలు జిల్లాలో కలుపుతామని డోన్ నియోజకవర్గం ప్రజలు కోట్ల కుటుంబాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపేస్తే ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం సిగ్గు చేటని వారు అన్నారు. రాష్ట్రంలో చాలా జిల్లాలు మార్పులు చేర్పులు చేయడం జరిగిందని, మన రాయలసీమలో కూడ అన్నమయ్య జిల్లాలో ఉన్న రాజంపేటని కడప జిల్లాలోకి, రైల్వే కోడూరుని తిరుపతి జిలాలోని మార్పులు చేయడం జరిగిందని, నంద్యాల జిల్లాలోని డోన్ నియోజకవర్గం లో మాత్రమే మార్పులు చేయకుండా పోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్ద మండలమైన ప్యాపిలి మండలం అని అటువంటి మండలాన్ని రెండుగా చేస్తామని, జలదుర్గంని మండల కేంద్రంగా చేస్తామని జలదుర్గం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్యాపిలిలో జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు కూడ అమలు చేయకపోవ డంలో అంతరమేమిటో ప్రజలకు అర్థం కావడం లేదని,హామీలో లేని బనగానపల్లె ని రెవిన్యూ డివిజన్ చేయడం సంతోషం అని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డోన్ శాసన సభ్యులు డోన్ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పుతారని వారు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కన్వీనర్ మోట రాముడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుంకయ్య,కోయలకొండ నాగరాజు, మండల కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం కోసం 'సఖి సురక్ష' కవచం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణం ఎన్టీఆర్ షాదీ ఖానా వేదికగా 'సఖి సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. 35 ఏళ్లు పైబడిన స్వయం సహాయక సంఘాల మహిళలందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారికి అండగా నిలవడమే దీని ప్రధాన ఉద్దేశమని, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బుల ముందుగా గుర్తించడం జరుగుతుందని, రక్తహీనత, విటమిన్, ప్రోటీన్ లోపాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డులు, 5 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్, ఏడాదికి 4 సార్లు టెలీ కన్సల్టేషన్ సేవలు, రెఫరల్ సౌకర్యం కల్పిస్తున్నట్లు మంత్రి ఫరూక్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, మెప్మా పిడి వెంకట దాసు, సీఎంఎం విజయభాస్కర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మెప్మా అధికారులు, నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - వెలుగోడు: పేదల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెలుగోడు మండలం మోతుకూరు, తిమ్మనపల్లె గ్రామాల్లో ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు.మోత్కూర్ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.స్వయంగా లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి వారి బాగోగులు తెలుసుకున్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు త్రాగునీటి సమస్యను తెలిపారు. రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. తిమ్మనపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన పింఛన్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్నెం సుధాకర్ రెడ్డి, రామనాయుడు, ముడిమెని సుధాకర్ రెడ్డి ,మస్తాన్ రెడ్డి,అన్నారపు శేషిరెడ్డి, రఘుస్వామి రెడ్డి, అబ్దుల్ కలాం, భూపాల్ చౌదరి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆభరణాల అపహరణపై విచారణ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మద్దూరు గ్రామంలో వెలసిన అత్యంత మహిమ కల్గిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామీ ఆలయంలో వెండి ఆభరణాలు అపహరణకు గురైన విషయం తెలిసిందే. ఈ విషయంపై జిల్లా దేవాదాయ శాఖ అధికారి మోహన్ బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఆలయంలో 7.216 కేజీల స్వామీ వారి వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తిం చడం జరిగిందన్నారు. వాటి స్థానంలో నకిలీ ఆభరణాలు ఉంచార న్నారు. ఈ నకిలీ ఆభరణాల్లో ఎంత మేర వెండి ఉందో అప్రైజర్ ద్వారా తెలుసుకొని అపహహరణకు గురైన వెండి మొత్తాన్ని గుర్తించ డం జరుగుతుందన్నారు. దీనికి కారకులుగా ఆలయ అర్చకులు కిషోర్‌శర్మ,విశ్రాంత ఈఓ నర్సయ్యలపై చాగలమర్రి పోలీస్ స్టేషన్లో పిర్యాధు చేసినట్లు ఆయన తెలియజేసారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి, ప్రస్తుత ఈఓ సాయిజయ చంద్రారెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : పేద బడుగు బలహీన వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టీడీపీ మండల కోఆర్డినేటర్ ఎంవి.శివరామి రెడ్డి తెలిపారు. బుధ వారం మండలంలోని కోటపాడు గ్రామంలో స్పౌజ్ పింఛను లబ్ధిదారురాలికి నాయకులు శివారెడ్డితో కలిసి ఆయన అందజేశారు. అర్హత ఉండి స్పౌజ్ పింఛను రాక మూడు సంవత్సరాల నుండి లబ్ధిదారు బి.గురమ్మ ఇబ్బంది పడుతున్నదని, సమస్యను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించి పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నదని, వాటిని పేదలు సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వివిన్ చౌడయ్య, మహిళ పోలీస్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నియామకాలపై రగడ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ మాబున్నిసా అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. అజెండాలోని 18 అంశాలను ప్రవేశపెట్టగా 16 అంశాలకు ఆమోదం లభించింది. రెండు అంశాలపై వైసీపీ, టీడీపీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరగడంతో వాటిని ఛైర్‌పర్సన్ రద్దు చేశారు. ఈ-ఆటోల అంశంపై వైసీపీ కౌన్సిలర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎలక్ట్రానిక్ ఆటోల ప్రవేశంతో ప్రజలపై పన్నుల భారం మోపే పరిస్థితి ఏర్పడుతోందని విమర్శించారు. గతంలో చెత్త పన్ను పేరుతో ప్రజలపై భారం మోపారని అప్పట్లో విమర్శించిన టిడిపి, ఇప్పుడు అదే తరహాలో ఈ-ఆటోల పేరుతో పన్నులు వసూలు చేయడం సరికాదని ఆరోపించారు. ఈ నిర్ణయాల వల్ల సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొంటూ, నిర్ణయాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ దేశం సులోచన మాట్లాడుతూ కలెక్టరేట్‌లో మరుగుదొడ్ల నిర్మాణానికి మున్సిపల్ నిధులు మంజూరు చేయడం సమంజసం కాదని, పట్టణంలో గత రెండు,మూడు సంవత్సరాల నుంచి పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ శేషన్న స్పందిస్తూ పట్టణ శుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జీవో నంబర్ 75 సూచిస్తోందన్నారు. ఆ జీవో ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. 001 కింద అత్యవసర పనులు, వాటర్ సప్లై, కోర్టు కేసులు ఉన్న అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెల మూడు కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతోందన్నారు. జీవో 75ను నిరాకరించే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు. సమావేశంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ నియామకాల అంశంపై కూడా వివాదం తలెత్తింది. నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ నుంచి దరఖాస్తులకు పబ్లిసిటీ ఇవ్వకుండానే కేవలం ఇద్దరి పేర్లను అజెండాలో పెట్టడాన్ని వైసీపీ కౌన్సిలర్లు తప్పుబట్టారు. ఈ అంశాన్నీ ఛైర్‌పర్సన్ రద్దు చేశారు. కుక్కల నియంత్రణ కార్యక్రమాల్లో భారీ అవినీతి జరుగుతోందని వైసీపీ, టీడీపీ కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకొచ్చారు. కుక్కలకు ని ఆపరేషన్లలో అక్రమాలు జరిగాయంటూ టిడిపి కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలతో సభలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై వైసీపీ, టిడిపి కౌన్సిలర్లు ప్రశ్నలు లేవనెత్తగా, కమిషనర్ సమాధానం ఇవ్వడంతో కొంతసేపు చర్చ కొనసాగింది. ప్రజల ఆరోగ్యం, పట్టణ భద్రతను దృష్టిలో పెట్టుకుని కుక్కల నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇందులో పారదర్శకత పాటిస్తున్నామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీటి విడుదల

విశాలాంధ్ర-అవుకు: అవుకు జలాశయం నుండి ఆయకట్టు రైతాంగం కోసం సాగునీటిని విడుదల చేసినట్లు ఎస్ఆర్బిసి డిఈ సాయికిరణ్ తెలిపారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ జలాశయంలో అంతర్భాగమైన తిమ్మరాజు చెరువు పరిధిలో 1614 ఎకరాలు, పాలేరు చెరువు కింద 665 ఎకరాల స్థానిక ఆయకట్టు సాగవుతుందని అన్నారు. జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 4.148 టిఎంసిలు అయితే తిమ్మరాజు చెరువులో కుంగిన రివిట్మెంట్ మరమ్మతుల పనులు జరుగుతుండగా ప్రస్తుతం జలాశయంలో రెండు టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందని అన్నారు. స్థానిక ఆయకట్టు రైతుల కోరిక మేరకు రబీ సీజన్లో వరినారు పోసుకునేందుకు రైతు సంఘం నాయకులు తిమ్మరాజు చెరువు స్లూయిస్ నుంచి 25క్యూసెక్కుల నీటిని స్థానిక ఆయకట్టుకు విడుదల చేశారని అన్నారు. రైతులు సాగు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని అన్నారు.

ఆసరాగా నిలుస్తున్న ఎన్టిఆర్ భరోసా

విశాలాంధ్ర - చాగలమర్రి : కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పేదలకు ఆసరాగా నిలుస్తున్నదని టీడీపీ నాయకులు,నాల్గవ ఎంపీటీసీ ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం ఆయన చాగలమర్రిలోని కొత్త మిద్దెల కాలనీలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందరేగా జెట్టి నాగరాజు మాట్లాడుతూ నూతన సంవత్సర దృష్యా కూటమి ప్రభుత్వం ఒకరోజు ముందుగానే పింఛన్లను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు సురేష్, సాయి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ విజయాలు : ఎమ్మెల్యే గిత్త

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు వాగ్దానం చేసినటువంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరిగిందని నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనాడు రైతులకు ఇచ్చినటువంటి మాట ఈరోజు నెరవేరడం జరిగిందని రైతులకు జనవరి 2వ తేదీ నుంచి రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి పథకం ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు హర్షిస్తున్నారన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు రూ.15వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా బీసీలకు పెద్ద పీట వేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, జూపాడుబంగ్లా మండల కన్వీనర్ గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్,లు పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని రెవెన్యూ అధికారులు కోరారు. బుధవారం మండలంలోని నందిపాడు గ్రామంలో మండల సర్వేయర్ మల్లికార్జున ప్రసాద్, వీఆర్వో ప్రసాద్ రెడ్డిల రైతులతో వారు గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రీ సర్వేతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పకడ్బందీగా చేపడతామని తెలిపారు. ఈనెల రెండో తేదీ నుండి రెండో విడతలో భాగంగా గ్రామ పరిధిలోని భూముల రీ సర్వే చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భూముల రీ సర్వే ప్రాజెక్టు కొనసాగుతున్నదని తెలిపారు. రైతులు ఎలాంటి రెవిన్యూ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. లోక్నాథ్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్వేయర్ పవన్,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

జిల్లాలో నూతన డివిజన్ అగ్రగామిగా నిలబెడుతాం

విశాలాంధ్ర - బనగానపల్లె: జిల్లాలో బనగానపల్లె నూతన రెవెన్యూ డివిజన్‌ను అగ్రగామిగా నిలబెడతానని బనగానపల్లె ఇంచార్జ్ ఆర్డీవో నరసింహులు తెలిపారు. బుధవారం నాడు నూతన ఆర్డీవో కార్యాలయని ప్రారంభించారు. అనంతరం బనగా నపల్లె రెవిన్యూ డివిజన్ ఇంచార్జ్ ఆర్డీవోగా నరసింహులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డివో నరసింహులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పునర్విభజ నలో భాగంగా పరిపాలన సౌలభ్యం కోసం బనగానపల్లె, కోయిలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండలాలతో బనగానపల్లె నూతన రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందెందుకు కృషి చేస్తానని, ప్రభుత్వ ఆస్తులు కాపాడుతానని, ప్రస్తుతం జరుగుతున్న రిసర్వే పగడ్బందీగా నిర్వహిస్తానని తెలిపారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి, జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. బనగానపల్లె తహసీల్దార్ నారాయణరెడ్డి, కోవెలకుంట్ల, అవుకు, సంజామల కొలిమిగుండ్ల తహసీల్దార్‌లు, ఆర్ఐ, రెవిన్యూ అధికారులు, పాల్గొన్నారు.

లిటిల్ ఏంజిల్స్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

విశాలాంధ్ర - వెలుగోడు : కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ , శారీరక దృఢత్వం ఏర్పడితుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణం లోని విద్యార్థులు కరాటేలో అత్యున్నత ప్రదర్శన కనబరచి పథకాలు సాధించిన సందర్భంగా బుధవారం ఆ పాఠశాలలో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెలుగోడు లిటిల్ ఏంజిల్స్ పాఠశాల విద్యార్థులు ఈ ఘనత సాధించడం గర్వకారణమని, ఈ విజయానికి కారణమైన స్కూల్ కరస్పాండంట్ డా.ఇమ్మానియేలు, మాస్టర్ చంద్ర గౌడ్‌ను అభినందించారు. చండిఘర్‌లోని 3వ మౌలాలి నందు ఈ నెల 25,26 తేదీలలో 11వ షాహిద్ ఉదాం సింగ్ మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 టోర్నిలో తొమ్మిదో తరగతికి చెందిన నాగ జశ్వంత్‌కు గోల్డ్ మెడల్, అదే తరగతిలోని ఇర్ఫాన్‌కు, తేజేష్ గౌడ్‌కు సిల్వర్ మెడల్ సాధించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - మిడుతూరు : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఎంపీడీవో దశరథ రామయ్య, తహసిల్దార్ శ్రీనివాసులు, నాయకులు కమతం రాజశేఖరరెడ్డి, గుండం సర్వోత్తమ్ రెడ్డి, కమతం వీరారెడ్డి, వడ్డే రవీంద్రబాబు, సుధాకర్ రెడ్డి, ఈద్రుస్, బాబుసా, నరసింహ గౌడ్, షబ్బు, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ ముందుగానే మురిపించెన్

విశాలాంధ్ర-అవుకు: కూటమి ప్రభుత్వం పింఛన్ దారులకు ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందించడంతో నూతన సంవత్సరం ఒకరోజు ముందుగానే వచ్చినట్లు అయిందని అవుకు మండల టీడీపీ అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని సంఘ పట్నం గ్రామంలో లబ్ధిదారులకు ఉగ్రసేనారెడ్డి పెన్షన్‌ను అందించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ గేమ్స్ ఫెన్సింగ్‌లో సత్తా చాటిన శ్రేయ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఏషియన్ గేమ్స్ ఫెన్సింగ్ లో సత్తా చాటి రాయలసీమలోనే మొట్ట మొదటిసారిగా భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించి నంద్యాల పేరును దశ దిశల వ్యాప్తి చేసిన ఫెన్సింగ్ క్రీడాకారిని నంద్యాల ముద్దుబిడ్డ పబ్బతి చిన్మయి శ్రేయ 69వ జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఫెన్సింగ్ అండర్ 17బాలికల విభాగంలో మూడవ స్థానంలో నిలిచి ఫెన్సింగ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున మొట్టమొదటి పతకం సాధించి సంచలనం సృష్టించింది. మహారాష్ట్రలో గత 5రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లా క్రీడా విభాగం తరపున పాల్గొని పశ్చిమబెంగాల్ క్రీడాకారిణిలపై విజయం సాధించింది. అనంతరం గోవా, ఐబిఎస్ఎస్ వో, తెలంగాణ రాష్ట్రాలపై ఫెన్సింగ్ క్రీడలో విజయం సాధించింది. ఆంధ్ర ప్రదేశ్‌కు మొదటిసారిగా ఫెన్సింగ్ క్రీడలో పతకం సాధించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ క్రీడలో తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యింది. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, క్రీడాకారులు, చిన్మయి శ్రేయకు అభినందనలు తెలిపారు.

బాబు పాలనలో ప్రజలకు సంతృప్తి



విశాలాంధ్ర - కోవెలకుంట్ల : ప్రజలందరికీ సంతృప్తి ఇచ్చే పాలన సాగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులతో కలిసి ప్రజలకు పెన్షన్లను రామకృష్ణా రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

అరిగిపోయిన చక్రాలపై.. అలుపెరగని 'అక్షర' యోధుడు

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : తెల్లవారుజామున మూడు గంటలు.. లోకం ఇంకా గాఢ నిద్రలో ఉంటే, ఆ వృద్ధుడి కళ్లలో మాత్రం రేపటి వార్తను ప్రజలకు చేరవేయాలన్న తపన మొదలవుతుంది. చిరిగిన చొక్కా, పాతబడిన సైకిల్, వణుకుతున్న చేతులు.. ఇదీ 68 ఏళ్ల దస్తగిరి నిత్య రూపం. గత 45 ఏళ్లుగా ఆయన జీవితం సూర్యుడి కంటే ముందే మొదలవుతోంది. నాడు నడివయసులో మొదలైన ఈ ప్రయాణం, నేడు వృద్ధాప్యంలోనూ అదే వేగంతో సాగుతోంది. ఆ సైకిల్ చక్రాలు అరిగిపోయి ఉండవచ్చు, ఆయన మోకాళ్లలో సత్తువ తగ్గి ఉండవచ్చు, కానీ అక్షరాన్ని ఇంటింటికీ చేరవేయాలన్న నిబద్ధత మాత్రం అణువంతైనా తగ్గలేదు. వానాకాలంలో వణికిపోతూ, చలికాలంలో గడ్డకట్టే గాలిని చీల్చుకుంటూ ఆయన సాగించే పయనం ఒక నిశ్శబ్ద పోరాటం. "నా పిల్లలు వద్దని వారించినా, ఈ అక్షర సేద్యం వదిలి ఉండలేను.. ఈ పేపర్లు పంచకపోతే నా ప్రాణం ఏదో కోల్పోయినట్లు ఉంటుంది" అని ఆయన కళ్లు చెమర్చుతూ చెబుతుంటే, వృత్తి పట్ల ఆయనకున్న ప్రేమ అర్థమవుతుంది. దశాబ్దాల కాలంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి, ఎందరో నాయకులు వచ్చారు.. కానీ దస్తగిరి బతుకు మాత్రం ఆ సైకిల్ చక్రంలాగే తిరుగుతూ మళ్లీ అక్కడికే వస్తోంది. తన కుటుంబ కష్టాలను గుండెల్లో దాచుకుని, లోకంలోని కష్టసుఖాలను వార్తల రూపంలో అందరికీ పంచే ఈ శ్రమజీవికి విశ్రాంతి అంటే ఏమిటో తెలియదు. నలభై ఐదు ఏళ్లుగా సెలవు అంటే ఎరుగని ఆయన జీవితం ఒక త్యాగం. క్యారియర్‌పై మోస్తున్న ఆ కాగితపు కట్టల బరువు కంటే, తన ఇంటి బాధ్యతల బరువు ఎక్కువైనా.. చిరునవ్వుతో వార్తాపత్రికను గడపలోకి విసిరే ఆ చేతులు అక్షర యోధుడికి ఆనవాళ్లు. సమాజానికి సమాచారాన్ని అందించే ప్రక్రియలో తెర వెనుక ఉండిపోయే ఇలాంటి సైనికులు కదా అసలైన స్ఫూర్తిప్రదాతలు! దస్తగిరి లాంటి నిస్వార్థ శ్రమజీవుల శ్రమకు వెలకట్టలేం. అలుపెరుగని ఈ అక్షర యోధుడికి, సమాజానికి ఆయన అందిస్తున్న నిరుపమాన సేవకు 'విశాలాంధ్ర' అక్షర నీరాజనం అర్పిస్తోంది.

ప్రకృతి వ్యవసాయ ధాన్యాలతో ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంలో పండిన ధాన్యాలతోనే ఆరోగ్యాన్ని ప్రజలం చేసుకోవచ్చని డీపీఎం శ్రీనివాసులు, అడిషనల్ డీపీఎం సలాంలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రుద్రమదేవి మహిళా సమాఖ్య భవనంలో ప్రకృతి వ్యవసాయం మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విజయ గాథలు,మెలకువలు, భూసారం, వాతావరణంలో మార్పులు పంటలపై ప్రభావం తెగుళ్లు, పురుగులు,సస్యరక్షణపై సమీక్షించడం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ మాట్లాడుతూ కూరగాయలు విషపూరితంగా మారి ఆరోగ్యాలు నాశనం అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి దగ్గర ఖాళీ స్థలంలో కూరగాయల కిచెన్ గార్డెను వేసుకోవాలని సూచించారు. ఎస్ఎంఎస్ఎఫ్ గ్రామాలలో కే ఏపీగురించి సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం సలాం మండల వ్యవసాయ అధికారి సుమతి ఏపీఎం వసంత, ఎంసి ఆర్ పి శంకర్, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, ఎటిఎం హరి బాబు, ఎంప్టీ, ఎఫ్ఎంటి, యూనిట్ ఇన్చార్జ్‌లు, సిడిఎఫ్, ఐసి ఆర్‌పిలు, టీఐ సీఆర్పీలు, వివో ఏలు, సీసీలు రైతులు పాల్గొన్నారు.

బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో ఘనంగా 'ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర - నందికొట్కూరు : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, వంట నైపుణ్యాలను వెలికితీసే ఉద్దేశంతో బుధవారం పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ (వంటల ప్రదర్శన) విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఫుడ్ ఫెస్టివల్‌కు స్థానిక ప్రజల నుండి, విద్యార్థుల నుండి అదుతేమైన స్పందన లభించింది. ఉత్సాహంగా పాల్గొన్న అతిథులు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమానికి కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులుగా విచ్చేసిన చైర్మన్ శ్రీధర్ రెడ్డి కరస్పాండెంట్ వి.ఎస్. సత్యనారాయణ డైరెక్టర్లు రమేష్ రెడ్డి, శ్రీకాంత్, రమేష్, శ్రీనివాస రెడ్డి, సరళా దేవి గౌరవ అతిథులు శ్లోక స్కూల్ ప్రిన్సిపాల్ కవిత కరస్పాండెంట్ శ్రీదేవి అతిథులు ప్రతి స్టాల్‌ను సందర్శించి, విద్యార్థులు తయారు చేసిన రకరకాల వంటకాలను రుచి చూశారు. విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. నందికొట్కూరులోని వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు ఈ వేడుకలో పాల్గొన్నారు. చదువుతో పాటు ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని ఐక్యతను పెంపొందిస్తాయని కళాశాల యాజమాన్యం కొనియాడింది.

Change of Name

I NAZAR FAYAS S/O NAZAR MOHAMMAD SHOWKATH, H.NO : 3/370-D BYRMAL STREET Nandyal - 518501, Nandyal Dist, A.P. Hereby state that I have chang ed my Name as NAZAR FAYAS (old Name) To NAZAR FAYAZ (New Name) and known as NAZAR FAYAZ

ఈ నెల మూడో తేదీన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి రాక

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జనవరి 3వ తేదీన కోడుమూరు మండల కేంద్రానికి విచ్చేస్తున్నారని, ఈ సందర్భంగా రైతులతో సమావేశం సభ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యుల పర్యటన సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జనవరి 3వ తేదీన కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న సభలో పాల్గొననున్నారని, సమావేశపు వేదిక ఏర్పాటు, స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మైదానంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, లెవెలింగ్ చేయించాలని, తాగునీటి సదుపాయాలు, భోజన సదుపాయాలు, సౌండ్ సిస్టం ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అందరినీ ఆహ్వానించాలని కలెక్టర్ సంబం ధిత అధికారులను ఆదేశించారు. సభకు హాజరయ్యే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు అందించనున్న ఉల్లి పంట నష్ట పరిహారం పంపిణీ ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలన్నారు. సభ నిర్వహణలో వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజా కృష్ణా రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి నూతనంగా ఎంపికై, శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంకు విచ్చేసిన 205 మంది ఏపీఎస్పీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం దిశా నిర్దేశం చేశారు. క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. బుధవారం జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంను జిల్లా ఎస్పీ పరిశీలించారు. కర్నూలు అమిలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏపిఎస్పీ ట్రైనీ పోలీసులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముందు జాగ్రత్తలతో టిటి ఇంజెక్షన్ లు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ట్రైనీ కానిస్టేబుల్ అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ సమయంలో క్రమశిక్షణతో మెలగాలన్నారు. కొత్త, కొత్త నేరాలకు అనుగుణంగా పోలీసులు మరింతగా సాంకేతిక వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. సమన్వయంతో, మానవతా దృక్పథంతో పని చేసి, సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. చట్టాల గురించి తెలుసు కోవాలన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే ఆ రాష్ట్రం బాగుండి అభివృద్ధి చెందుతుందని సీఎం తెలిపారన్నారు. కానిస్టేబుళ్ళు క్షేత్ర స్థాయిలో ప్రజలకు నిత్యం అందు బాటులో ఉంటారన్నారు. 9 నెలల పాటు శిక్షణ లో ఔట్ డోర్, ఇండోర్ శిక్షణతో పాటు టెక్నాలజీ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆయుధాల వినియోగంపట్ల శిక్షణ ఇస్తామన్నారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసు ఉన్నతాధికారులు శిక్షణలో మార్పులు చేసారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణలో పొందిపర్చిన ప్రతీ అంశం మిమ్ములను వృత్తిపరంగా నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దేందుకే అని గ్రహించాల న్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్, డిటిసి ప్రిన్సిపాల్ హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు డీటీసీ డిఎస్పీ, వైస్ ప్రిన్సిపాల్ దుర్గ ప్రసాద్, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ఇతర సిబ్బంది, అమీలియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లి రైతులను ఆదుకోవడంలో విఫలం

విశాలాంధ్ర - పత్తికొండ: ఉల్లి రైతుల ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని చేతి వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కారన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెద్ద ఈరన్నలు విమర్శించారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఉల్లి పంటను సాగు చేసిన రైతులు ఎకరాకు రూ.70 వేల నుండి రూ.80 వేల వరకు పంట పెట్టుబడి పెట్టారని, అధిక వర్షాల కారణంగా ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం నష్టపోయిన ఉల్లి రైతులకు హెక్టార్‌కు రూ.50వేల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం రూ.20 వేల మాత్రమే ఇస్తామని మాట మార్చడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఉల్లి పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

గ్రామసభల ద్వారా పాస్ పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - కర్నూలు : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని 141 గ్రామాల్లో జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో పాత భూ హక్కు పత్రాల స్థానంలో రైతులకు రాజ ముద్ర తో ఉన్న 94090 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్దేశించిన రోజున రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి, కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అధికారులు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామ సభల తేదీల గురించి రెవెన్యూ అధికారులు ముందుగానే తెలియచేస్తారని, ఆ రోజున రైతులు గ్రామ సభలకు హాజరై కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్న కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: విద్యార్థి, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వం రౌడీ షీట్‌ను ఓపెన్ చేయడం దుర్మార్గమని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విలేకరుల సమావేశంలో ఖండించారు. బుధవారం సీఆర్ భవన్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్నలు మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి, విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి, యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి సిగ్గుచేటని తక్షణమే కేసును విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన నాయకత్వం రెండేళ్ల కిందట వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగిందని, రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాత కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులకు ,యువజనలకు ,ఉపాధ్యాయులకు, కార్మికులకు, ఉద్యమాలు చేస్తున్న అనేక సంఘాలకు హామీలు ఇచ్చారని తెలిపారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్న నాయకుల పైనప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేయడం సమంజసం కాదన్నారు. ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్, ఏఐఎస్ఎఫ్ కోశాధికారి వీరేష్ ,ఏఐవైఎఫ్ నాయకులు చంటి, నాయకులు గోవిందరాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరును అభివృద్ధిలో నడిపిస్తాం

విశాలాంధ్ర -ఆలూరు: 18 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివ ృద్ధిలో దూసుకుపోతోందని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి అన్నారు. బుధవారం ఆలూరు ఆర్అండ్‌బీ అతిథి గ ృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజాదరణ పొందుతోందని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రోడ్ల అభివ ృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా, పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సహకారంతో ఆలూరు నియోజకవర్గ అభివ ృద్ధికి పటిష్టమైన అడుగులు పడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు శ్రీనివాసులు, డాక్టర్ నెటప్ప, అంజి, కిట్టు, టీడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ అధికారి భాస్కర్ మృతి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల పరిధిలోని యనగండ్ల గ్రామంలో గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న భాస్కర్ బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. భాస్కర్ మృతి చెందాడు అన్న విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దార్ వి.పురుషోత్తముడు, మండల ఆర్ఐ జి.తరుణ్, గ్రామ రెవెన్యూ అధికారి లక్ష్మన్న తదితర రెవెన్యూ సిబ్బందితో కలిసి యనగండ్ల గ్రామానికి వెళ్లి భాస్కర్ మృతదేహానికి పూలమాలలు వేసి, కుటుంబాన్ని సందర్శించి, సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి రూ.15 వేలను దహనసంస్కారాల నిమిత్తం అందజేశారు.

సుపరిపాలన కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర - గూడూరు: రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. బుధవారం గూడూరు మండలంలోని ఆర్.ఖానాపురంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పర్యటించి ముందస్తుగా పింఛన్ల పంపిణీ చేసి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివ ృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా వేగవంతగా తీసుకెళ్తున్నారని గుర్తు చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి రానున్న స్థానిక ఎన్నికల్లో విజయానికి ఇప్పటినుండే కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ జె.సురేష్, పట్టణ అధ్యక్షుడు కె.రామంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్ రేమట వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బుడ్డంగిల్, కోడుమూరు షాషావలి, టిడిపి నేతలు పౌలు, సులేమాన్, ఆదాం, సుమన్ బాబు తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- నందవరం: విశాలాంధ్ర 2026 క్యాలెండరును టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ఆవిష్కరించారు. బుధవారం నందవరం టిడిపి కార్యాలయంలో విశాలాంధ్ర రిపోర్టర్ గోవిందు అధ్యక్షతన సొసైటీ చైర్మన్ గోపాల్, మండల అధ్యక్షులు కాశిం వలితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన, ప్రజల సమస్యలను వెలికితీస్తున్న పత్రిక విశాలాంధ్రని, అలాంటి పత్రికను ప్రతి ఒక్కరు చదవాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పత్రికలు నిలవాలని, విశాలాంధ్ర అందుకు తగినట్లుగానే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకు వెళ్తూ వారి సమస్యను పరిష్కరించడం చాలా గర్వించదగ్గ విషయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుధీర్, టిడిపి నాయకులు లక్ష్మీకాంత్, గోపాల్ రెడ్డి, భీమ్ శేఖర్, వడ్డీ గోపాల్, మల్లప్ప గౌడ్, సోమన్న, రాజేష్ రెడ్డి, రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ప్రింటర్ స్కానర్లు అందజేత

విశాలాంధ్ర - ఆదోని క్రైం : సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా ఆదోని మున్సిపాలిటీకి కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, వాటర్ ఫిల్టర్ను అందజేయడం జరిగిందని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ ప్రజ్యూత్ కుమార్ రాత్, సీనియర్ మేనేజర్ జగదీష్, మేనేజర్ రవికాంత్ తెలిపారు. బుధవారం ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణకు కంప్యూటరును అందజేశారు. కెనరా బ్యాంక్ బ్యాంకు చీఫ్ మేనేజర్ ప్రజ్యూత్ కుమార్ లలిత్ మాట్లాడుతూ కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఆదోని మున్సిపాలిటీకి కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, మెప్మా కార్యాలయానికి వాటర్ డిసప్సార్ ను అందచేయడం జరిగిందని తెలిపారు. నిత్యం కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చే ప్రజలను దృష్టిలో పెట్టుకొని కెనరా బ్యాంకు తరపున మున్సిపల్ కార్యాలయానికి అందించడం జరిగిందని అన్నారు. మున్సిపల్ ఇంచార్జ్ మేనేజర్ జుబియా, ఆర్ఐ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చట్టాలను గుర్తు చేస్తూ సభను గాడిలో పెట్టిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని పట్టణ అభివ ృద్ధికి దిక్సూచిగా చూపించబడే మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ చట్టాలను కొంతమంది కౌన్సిల్ సభ్యులకు గుర్తు చేస్తూ సభను ఎమ్మెల్సీ బీటీ నాయుడు గాడిలో పెట్టారు. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ సిహెచ్ లోకేశ్వరి అధ్యక్షతన ఆదోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో బడ్జెట్ సమావేశంతో పాటు సాధారణ సమావేశం, టేబుల్ అజెండాలపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మత్తుల కోసం జనరల్ ఫండ్స్ నుండి డబ్బులు చెల్లించడంతో పట్టణంలో అభివ ృద్ధి పనులు జరగడం లేదని, రూ.60 లక్షలు పెట్టి కొన్న వాకి టాకీలు ఏమయ్యాయో కౌన్సిల్లో ఎన్నిసార్లు ప్రస్తావించినా అధికారులు పట్టించుకోవడం లేదని, బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ కాకుండా చిన్న హరివాణం వద్ద కొత్త ఎస్ఎస్ ట్యాంక్ నిర్మాణం చేపడితే విద్యుత్ మోటర్లు లేకుండానే నీటిని పంపిణీ చేసుకోవచ్చని ఎమ్మెల్సీ బిటి నాయుడు వీటిపై ప్రత్యేక చొరవ చూపాలని కౌన్సిలర్ బాలాజీ కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ లేదా మరో నూతన ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణానికి సంబంధించిన డిపిఆర్లు తయారుచేసి అందజేస్తే ఫైనాన్స్ మంత్రి, పురపాలక శాఖ మంత్రి, సీఎం చంద్రబాబు నాయుడు ద ృష్టికి తీసుకెళ్లి మార్చిలో జరగబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కచ్చితంగా నిధులు మంజూరుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. శానిటేషన్ వర్కర్ల విషయమై వైస్ చైర్మన్ నరసింహులు మున్సిపల్ కమిషనర్ మధ్య వాగ్వాదం జరిగింది. మున్సిపల్ చట్టాల ప్రకారం బడ్జెట్ సమావేశం అనంతరం సాధారణ సమావేశం నిర్వహించాలని పట్టణాభివ ృద్ధికి సంబంధించిన బడ్జెట్ సమావేశం కావడంతో, ద ృష్టిలో పెట్టుకొని సభ్యులందరూ అంశాలన్నింటిని చర్చించిన తర్వాత సాధారణ సమావేశం నిర్వహించుకుందామని చెప్పడంతో గందరగోళంగా ఉన్న కౌన్సిల్ సమావేశాన్ని ఎమ్మెల్సీ బిటి నాయుడు సభను గాడిలో పెట్టారు. పట్టణ అభివ ృద్ధికి ఎంతో కీలకమైన బడ్జెట్ సమావేశంలో అన్ని అంశాల గురించి ఎంత సమయమైనా పట్టిన చర్చిద్దామని ఎమ్మెల్సీ బీటీ నాయుడు చైర్ పర్సన్, అధికారులను కోరారు. అంతకుముందు బడ్జెట్ సమావేశాన్ని వాయిదా వేసిన చైర్ పర్సన్ లోకేశ్వరి తిరిగి మరల సాధారణ సమావేశం జరపాలని సభ్యులు కోరగా కొంతసేపు చర్చల అనంతరం సభను చైర్ పర్సన్ వాయిదా వేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ నాసిర్ హుస్సేన్, మున్సిపల్ ఇంజనీర్ సత్యనారాయణ, ఎంహెచ్ఓ సందీప్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శిరీష, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల మద్దయ్య, డిఈ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు ఆకేపోగు నాగరాజు ఉపా ధ్యాయ సిబ్బంది బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని తొగర్చేడు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన అరవింద్, రజియా విద్యార్థులు పాఠశాలలో విద్యనభ్యసిస్తు న్నారన్నారు. ఈనెల 29న కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో విజయం సాధించారన్నారు. బాలుర విభాగంలో ఆరవ తరగతి చదువుతున్న అరవింద్ ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ కైవాసం చేసుకున్నారన్నారు. బాలికల విభాగంలో ఏడో తరగతి చదువుతున్న రజియా క్రీడాలో ప్రతిభను కనపరచి స్పోర్ట్స్ సర్టిఫికెట్ సాధించారన్నారు. ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించడంతో పాఠశాలకు ఎంతో గౌరవంగా ఉందని వారన్నారు. మరింత మంది విద్యార్థులు అనేక క్రీడా పోటీల్లో పాల్గొని మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తారని ఆకాంక్షిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది రవికుమార్, హమీద్, పద్మావతి, మద్దిలేటి, చిన్నకేశన్న తదితరులు ఉన్నారు.

సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలి :పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఉపాధ్యాయులు సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య సూచించారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనం ఆవరణంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం 2026 నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌లను పి.రామచంద్రయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులు బాధ్యతతో వ్యవహరించాలని, తమ హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలను మరువరాదన్నారు.నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించేది ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విజ్ఞానాన్ని అందించి, సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల నాగరాజు, మారుతి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, బలరాముడు, చెన్నకేశవులు, ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

2,37,235 మందికి రూ.104.23 కోట్ల పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 235 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.104.23 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అన్నారు. బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా కల్లూరు మండలం ఎ.గోకులపాడు గ్రామంలో అల్లా బీ, పెద్ద శబాసీం సాహెన్, తిరుపాలులకు వృద్ధాప్య పింఛన్, మహమ్మద్ రెహం, ఖైరున్‌బీలకు దివ్యాంగుల పింఛన్, కలాంకు అన్న అభయ హస్తం పింఛన్, శ్రీనివాసులుకు కిడ్నీ వ్యాధి గ్రస్తుల పింఛన్, వెంకటేష్‌కు పూర్తి స్థాయి వైకల్యం పింఛన్‌లను వారి ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 1వ తేది నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్‌లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు. పింఛన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పింఛన్ ప్రతినెల సరైన సమయానికి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారా అని కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఎ పీడీ రమణారెడ్డి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

ఎంపీని కలిసిన టీడీపీ జిల్లా నూతన రథ సారదులు

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును జిల్లా టీడీపీ నూతన అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్‌లు మర్యాద పూర్వకంగా కలి శారు. నగరంలోని ఎంపీ కార్యా లయంలో ఆయనను కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ జేమ్స్, టీడీపీ బీసీ సెల్ నాయకులు సత్రం రామకృష్ణలు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థపై దాడి చేసిన ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- పత్తికొండ: న్యాయవ్యవస్థపై దాడి చేసిన ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ రవి గువేరా, పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.మధుబాబులు డిమాండ్ చేశారు. బుధవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల కూడలి దగ్గర ఉన్న గాంధీ విగ్రహం ఎదుట న్యాయవాదులు వినూత్న రీతిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి సాగు కేసులో ముద్దాయిగా ఉన్న చిప్పగిరి మండలం దేగల పాడు గ్రామానికి చెందిన శివయ్య ఈనెల 24న పత్తికొండ జూనియర్ సివిల్ కోర్ట్ నందు లొంగిపోవడం జరిగిందని, లొంగిపోయిన నిందితుడిని చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్, పత్తికొండ ఎస్సై విజయ్ కుమార్ లు దౌర్జన్యంగా కోర్ట్ హాలు లోకి ప్రవేశించి ముద్దాయిని అక్రమంగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. న్యాయ వ్యవస్థను కించపరిచిన ఎస్ఐలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సురేష్ కుమార్, ఎల్లారెడ్డి, నరసింహ ఆచారి, రవికుమార్, సూరజ్ నబి, మహేష్, సుధాకర్, మునయ్య, భాస్కర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

5వ మహా సభలను జయప్రదం చేయండి : రాయలసీమ విద్యావంతుల వేధిక

విశాలాంధ్ర - కర్నూలు :జనవరి 4న కర్నూలు సిల్వర్ జ్యూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగ నున్న రాయలసీమ విద్యావంతుల వేదిక 5వ మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. మహా సభలను పురస్కరించుకొని బుధవారం ప్రగతిశీల మహిళా సంఘం కార్యాలయంలో మహా సభల కరపత్రం, గోడ పత్రిక ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర కో కన్వీనర్ భాస్కర రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సమస్యల పరిష్కారం కొరకు, ప్రాజెక్టుల సాధన కొరకు గత 15సం విద్యావంతుల వేదిక పనిచేస్తూ ఉందన్నారు. ఇటీవల మరణించిన ఇంజనీర్ సుబ్బరాయుడు ప్రాంగణంలో జరుగనున్న ఈ మహా సభలలో వక్తలుగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటేష్, బొజ్జా దశరథ రామిరెడ్డి హాజరవుతున్నారు. రాయలసీమకు సంబంధిన వివిధ కమిటీలు వాటి అమలు వ్యవ సాయ రంగం వైఫల్యం - రైతుల ఇబ్బందులు రాయలసీమ నిరుద్యోగం - పరిష్కార మార్గాలు అనే అంశాలపై చర్చలు ఉంటాయని, రాయలసీమ సంస్కృతికి సంబంధించిన కళలు, కళా రూపాల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ మహా సభలలో రాయలసీమ వెనుకబాటు తనానికి గల పరిస్థితులను గురించి చర్చిస్తారన్నారు. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన సమస్యలు చర్చకు వస్తాయని, రైతులు, విద్యార్థులు, ప్రజాస్వామిక వాదులు, సీమ ఉద్యమకారులు ఈ మహా సభలకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, విద్యావంతుల వేదిక కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు, కర్నూలు జిల్లా సాగునీటి సాధనా సమితి నాయకులు శేషాద్రి రెడ్డి, బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు తూర్పాటి మనోహర్‌లు హాజరై ప్రసంగించారు.

ఒకే నెలలో రెండు పింఛన్లు ఇచ్చిన ఘనత టీడీపీదే

విశాలాంధ్ర - నందవరం: ఒకే నెలలో రెండు పింఛన్‌లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని టిడిపి యువ నాయకులు లక్ష్మీకాంత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొనకలదిన్నె గ్రామంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ పెన్షన్స్ ను కూటమి ప్రభుత్వం అందిస్తోందని, కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా కూటమి ప్రభుత్వం పింఛను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

చంద్రబాబు వల్లే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - హొళగుంద: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వల్ల ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంతం జ్యోతి అన్నారు. హొళగుంద అయోధ్య నగర్, సలియా నగర్, సున్నీ మసీద్ ఏరియా, బీసీ కాలనీలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటా తిరిగి పంపిణీ చేశారు. సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం పొందారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ వైకుంతం జ్యోతి మాట్లాడుతూ వైఎస్ జగన్ సైకోగా మారి ఎందరికో పెన్షన్ లేకుండా చేశాడని విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ అవ్వ తాతలకు, దివ్యాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, డయాలసిస్ పొందే వారికి పింఛన్‌లు పెన్షన్లు పంపిణీ చేసి నెల నెల పెన్షన్లు అందిస్తున్న ఘనుడు బాబు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజలకు ఎలాంటి లోటు కల్పించకుండా అభివ ృద్ధిని చేస్తున్నారని అలాంటి వారిని ప్రజలు ప్రత్యేకలో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. వ ృద్ధులకు ఇంటి ముంగిట పెన్షన్లు పంపిణీ, రేషన్ల పంపిణీ చేస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులకు తల్లికి వందనం, అన్నదాతలకు సుఖీభవ తో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు నియోజక అభివ ృద్ధికి ఎల్లప్పుడూ క ృషి చేస్తున్నందుకు క ృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణాభివ ృద్ధి శరవేగంగా జరుగుతుందని ముఖ్యంగా కోటి ?50 లక్షల రూపాయలతో వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండు, అయోధ్య నగర్ వరకు సిసి రోడ్డు, బీటీ రోడ్డు నిర్మిస్తున్నామని ద ణపురం రోడ్డు టెండర్ అయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. నియోజకవర్గంలో ఎందరో ఎమ్మెల్యేలు, మంత్రులు పరిపాలించినప్పటికీ రోడ్లను నిర్మించలేకపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాలకు కొత్త రోడ్లు వేస్తున్నామని ప్రజలు రోడ్లను పాడు చేయకుండా జాగ్రత్తగా కాపాడుకుంటే ఎంతో బాగుంటుందని అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లప్పుడూ తనతో పాటు రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంతం ప్రసాద్ అందుబాటులో ఉండి సమస్యలు తీరుస్తున్నామన్నారు. కొత్తగా వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సర్పంచ్ డిఎస్ హే

సానుల్లా, ఎంపీడీవో విజయ లలిత, ఉప ఎంపీడీవోలు చక్రవర్తి, ప్రకాష్, గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్,జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్దుల్ సుభాన్, సింగిల్ విండో చైర్మన్ విష?వర్ధన్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్న హోట శేషగిరి, మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, మండల టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోయిన్, కోకన్వీనర్ జాకీర్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ఆదం, టిడిపి సీనియర్ నాయకుడు గోవింద గౌడ్, డిఎస్ బాష, తోక వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్లు దుర్గప్ప, ఏ ఈ ఎన్ ప్రసాద్, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు చిదానంద, గిరిధర్, ఆలూరు వలి, ఆలూ రెహ్మాన్, మంగలి సంజయ్, వీరేంద్ర, బద్రి, ఏ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయం

విశాలాంధ్ర - ఆదోని: ఆదోని మున్సిపాలిటీ ఎక్స్ అఫీషియో మెంబర్‌గా పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపడమే ధ్యేయంగా పెట్టుకున్నానని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశ, రాష్ట్ర, లోకల్ బాడీ బడ్జెట్ లు అభివ ృద్ధికి ఎంతో కీలకమని, ఎంతో ప్రాధాన్యత గల బడ్జెట్ సమావేశాలను వాయిదా అని కొంతమంది కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ ద ృష్టికి తీసుకురాగా మున్సిపల్ చట్టాల నిబంధన ప్రకారం బడ్జెట్ సమావేశాలు వాయిదా వేస్తే సాధారణ సమావేశం కూడా వాయిదా వేయాలని మున్సిపల్ చట్టాలను గుర్తు చేయడంతో సమావేశాలను వాయిదా వేయడం జరిగిందన్నారు. బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత మరమ్మత్తుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని, దానికి సంబంధించిన డిపిఆర్లు అధికారులు సిద్ధం చేసి ఇస్తే మార్చి నెలలో జరగబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేకంగా మరోసారి సీఎం చంద్రబాబు నాయుడును కలిసి నిధులు తీసుకురావడమే ధ్యేయంగా పెట్టుకున్నానని ఎమ్మెల్సీ బీటి నాయుడు అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పీఎం మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. తన వయసును లెక్కచేయకుండా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, గత ప్రభుత్వం పెట్టిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ, ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేస్తూ అహర్నిశలు పనిచేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ సమావేశంలో నాయకులు టిడిపి కౌన్సిలర్ పార్వతి, కుమార్, గోపి, వెంకటేష్ పాల్గొన్నారు.

2029లో వైసీపీ అధికారంలోకి వస్తే ఆదోని జిల్లాను ఏర్పాటు చేస్తాం

విశాలాంధ్ర -ఆలూరు: ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సాగుతున్న జిల్లా సాధన ఉద్యమం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాల మహానాడు నాయకులు సంఘీభావం తెలుపుతూ బుధవారం దీక్షలో పాల్గొన్నారు. దీక్షా శిబిరం వద్ద వంట వార్ప్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి, ఆదోని జిల్లా ఏర్పాటు అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ, ఆదోని జిల్లా ఏర్పడితే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి వేగంగా సాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఈ ప్రాంతం పాలకుల నిర్లక్ష్యానికి గురై వెనుకబడి పోయిందని, జిల్లా ఏర్పాటు జరిగితే విద్య, వైద్యం, ఆరోగ్యం సహా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ప్రజలకు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం చిన్న, చిన్న పనుల కైనా ప్రజలు కర్నూలుకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రయాణానికి కనీసం మూడు గంటల సమయం పడుతోందని, అక్కడికి వెళ్లాక పనులు పూర్తవుతాయో, లేదో తెలియని అయోమయ పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఆదోని జిల్లా ఏర్పాటు మాత్రమేనని వారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ దీక్షకు మద్దతుగా వైసీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు శశికళ కృష్ణ మోహన్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఆదోని జిల్లా సాధన కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. అవసరమైతే భవిష్యత్తులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటారని హామీ ఇచ్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆదోని జిల్లా ఏర్పాటు చేయడంలో విఫలమైతే, 2029లో వైయస్సార్సీపి అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆదోని జిల్లాను తప్పకుండా ఏర్పాటు చేస్తారని శశికళ కృష్ణ మోహన్ స్పష్టం చేశారు. పశ్చిమ ప్రాంత ప్రజల న్యాయమైన ఆకాంక్షను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించబోమని ఆమె అన్నారు. ఈ సందతరేగా దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, ఆదోని జిల్లా సాధన వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని, అవసరమైతే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు భూపేష్ కట్ట రామాంజనేయులు, పూల రామాంజనేయులు, బంగారం రామకృష్ణ, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధిలో మంత్రి సహకారం మరువలేనిది

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సహకారం మరవలేనిది అని అవుకు మండల క్లస్టర్ ఇంచార్జ్ అరుణ్ కుమార్ నాయక్ అన్నారు. బుధవారం ఆసుపత్రి ఆవరణంలో సూపరిండెంట్ డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో థాంక్యూ మినిస్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అరుణ్ కుమార్ నాయక్ ఈ కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. అనంతరము వార్డులోని రోగులకు పండ్లు, బ్రేడ్లు అందించారు. ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ అవుకు ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పడిన రోజు నుండి నేటి వరకు కనీస వసతులకు నోచుకోలేక అరకొర వసతులతో సిబ్బంది లేమితో నిత్యం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న ఆసుపత్రిని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సొంత నిధులతో ఆసుపత్రికి కావలసిన పరికరాలను సమకూర్చారు అని అన్నారు. ఆసుపత్రిలో పరికరాలు లేని కొడతను గుర్తించి 25 లక్షల రూపాయల సొంత నిధులతో రోగులకు ఉపయోగపడే పరికరాలను తెప్పించడం జరిగిందని అన్నారు. మరో 26 లక్షల రూపాయలతో ఎక్రే మరియు కంప్యూటర్లు మొదలగు సామాగ్రిని మరొకసారి ఇప్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు కిట్టు, కులాయి, పాశం వెంకటేశ్వర్లు, చాకలి కిట్టు, హరి రాము, తిమ్మయ్య, శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన రెవిన్యూ డివిజన్ కార్యకలాపాలు ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి

విశాలాంధ్ర - బనగానపల్లె: నూతన రెవిన్యూ డివిజన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతో రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు. బనగానపల్లె నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు బనగానపల్లె నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బనగానపల్లె వాసుల చిరకాల వాంఛ నెరవేరడం వ్యక్తిగతంగా సంత ృప్తిని కలిగించిందన్నారు. గతంలో సంజామల, కొలిమిగుండ్ల మండలాలు నంద్యాల రెవిన్యూ డివిజన్ పరిధిలో బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల మండలాలు డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడేవారని తెలిపారు. ప్రజల మనోభావాల మేరకు మొత్తం బనగానపల్లె నియోజకవర్గంలోని 5 మండలాలను ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకురావడం జరిగింది అన్నారు.

యూరియాను ఎమ్మార్పీ రేటుకు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి శివశంకరర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఫారం ఓ అన్ని ప్రొడక్ట్స్ ఇంక్లూడ్ చేసుకోవాలి, ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలి, యూరియా లభ్యత గురించి ఫ్లెక్సీ, ప్రైస్, స్టాక్ బోర్డ్ అన్నీ ఎప్పటికప్పుడు ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఇందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, మౌనిక ట్రేడర్స్, త్రివేణి ట్రేడర్స్, శ్రీ వెంకట రాజేశ్వరి ట్రేడర్స్ డీలర్ షాపులను సందర్శించి వారికి యూరియాను ఏ ప్రొడక్ట్‌తో లింకు పెట్టకుండా ఎమ్మార్పీ రేటుకే మాత్రమే రైతులు ఇవ్వాలని డీలర్లను ఆదేశించారు. ఆయనవెంట ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ మహమ్మద్ ఖాద్రి, వ్యవసాయ విస్తరణ అధికారి నర్సింహులు పాల్గొన్నారు.

అవోపా ఎల్లప్పుడూ సామాజిక సేవలో ముందంజలో ఉంటుంది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అవోపా సంస్థ ఎల్లప్పుడూ సామాజిక కార్యక్రమాలలో ముందు ఉండి తమ వంతు సేవలు అందిస్తున్నదని ఆళ్లగడ్డ ఆవోపా అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం స్థానిక అవోపా కార్యాలయంలో ఆవోపా బృందం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్య మాట్లా దుతూ పట్టణంలో తమ సంస్థ ఆధ్వర్యంలో అంత్య క్రియల కోసం ఏర్పాటుచేసిన వైకుంఠధామం జిల్లాలోనే ఎంతో ప్రాధాన్యతను సంత రించుకున్నదని తెలిపారు. కులమతాలకు అతీతంగా వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశామన్నారు. గత నెలలో అమ్మవారి శాలలో నిర్వహించిన వెరికోస్ వైన్స్ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు తెలిపారు. అనంతరం సీనియర్ జర్న లిస్టులు సూర్య శ్రీనివాసరావు, ప్రజాశక్తి నిజాముద్దీన్, విశాలాంధ్ర ఇస్మా యిల్ బేగ్‌లను అవోపా సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవోపా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రావు, ఆవోపా కార్యదర్శి గోవిందరాజులు, ట్రెజరర్ సురేంద్ర కుమార్, సభ్యులు కృష్ణమూర్తి, జగదీష్‌లు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీలో ఇరువురికి విరమణ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: స్థానిక ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీలో బుధవారం నాడు ఆఫ్గాన్ కాజా బాష ఏడీసీ, దివాన్ షేక్షావలి శ్రామిక్ పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ సన్మాన సభకు డిపో మేనేజర్ సి.మద్దిలేటి నాయుడు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఏకే బాష ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో సర్వీసులో ఎన్నో అవార్డులు పొందడంతోపాటు ప్రయాణికులతో మన్ననలు పొందార న్నారు. డిఎస్ఎస్ వలి డ్రైవర్‌గా ఎన్నో కేంపియల్ అవార్డులను, రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా అవార్డులు పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మద్దూర్ యూనిటీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎం రఫీ మరియు ముస్తాక్ అహ్మద్, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి ఎంఎస్ వాసులు, సూపర్ ఇంటెండెంట్ (మెకానిక్) బాలాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, ట్రాఫిక్, గ్యారేజ్ ఉద్యోగులంతా విరివిగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వైభవంగా గ్రామ దేవతల దేవర

విశాలాంధ్ర - పెద్దకడ బూరు: మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో శ్రీ మారెమ్మ అవ్వ, దేవమ్మ అవ్వ, లక్ష్మమ్మ అవ్వ, పెద్దమ్మ అవ్వ, సుంకలమ్మ అవ్వ బాట మారెమ్మ అవ్వ దేవర ఉత్సవాలు బుధవారం వైభవంగా జరిగాయి. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవార్ల నూతన విగ్రహాలను సుందరంగా అలంకరించి పురవీధుల గుండా ఊరేగించారు. దేవాలయాలను విద్యుత్ బల్బులతో సుందరంగా అలంకరించారు. భక్తులు కుంభాలతో ఊరేగింపుగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యమును సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో శాంతి నెలకొనాలని, పాడిపంటలు సమ ృద్ధిగా పండాలని అమ్మవార్లను వేడుకున్నారు. గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టాలు తీరుస్తున్న తెలుగు యువత సేవలు ఆదర్శం

విశాలాంధ్ర - హొళగుంద: కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల వంద మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష పట్టాలను అందించిన మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్ సేవలు ఆదర్శమని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ వైకుంతం జ్యోతి అన్నారు. కేజీబీవీ పాఠశాలలో బుధవారం మండల టీడీపీ కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అధ్యక్షతనలో విద్యార్థులకు పరీక్ష పట్టాలను పంపిణీ చేశారు. వైకుంతం జ్యోతి మాట్లాడుతూ బకాడి వీరేష్ విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థుల ఏ కష్టం వచ్చినా తీర్చడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో ఎస్సై దిలీప్ కుమార్, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అబ్దుల్ సుభాన్, రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి ఆదం, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సర్పంచ్ డీఎస్ హేసానుల్లా, మండల తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్, మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, టిడిపి నాయకులు పంపా రెడ్డి,తోక వెంకటేష్, శేషన్న, డీఎస్ బాష, మంగలి సంజయ్, గిరిధర్, ఆయకల్లు మల్లికార్జున, ఆలూరు వలి, ఆలూ రెహ్మాన్, కారడి కొండ శ్రీనివాసులు,చాకలి వీరభద్రప్ప, వీరేంద్ర, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పదవీ వీరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌ను సన్మానించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సుదీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినంద నీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలి పారు. ఆర్మ్‌డు రిజర్వుడు విభాగంలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసులు బుధవారం పదవి వీరమణ పొందారు. ఈ సంధ ర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ బి.శ్రీనివాసులును శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, స్పెషల్ బ్రాంచ్ సిఐలు మధుసుధన్ రావు, కేశవరెడ్డి, ఆర్ ఐలు నారాయణ, జావేద్, ఆర్ ఎస్సై ప్రదీప్, పదవి వీరమణ పొందిన పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

కొత్త రంగుతో కళకళలాడుతున్న ఎంపీడీవో కార్యాలయం

విశాలాంధ్ర - హొళగుంద: కొత్తగా మండలాలు ఏర్పడినప్పుడు నిర్మించిన ఎంపీడీవో కార్యాలయం వర్షానికి కారణంతో అధికారులు స్పందించి దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు చేసి ఫ్లోరింగ్, మరుగుదొడ్ల మరమ్మతుతో పాటు స్లాబ్, కార్యాలయానికి వివిధ రంగుల కొత్త రంగులు వేయడంతో కార్యాలయం కళ కళ లాడుతుంది. మండల ప్రజలకు పరిపాలన అందించడమే కాక అభివృద్ధి దిశలో పనిచేసే ఎంపీడీవో కార్యాలయం కొత్త రంగుతో కళకళలాడాలతో ప్రజలు ఎంతో సంతోషించారు. వర్షాకాలంలో భవనం కారడంతో భవనం తడిసిపోయి అధికారులు కూర్చోవాలన్న ఎంతో ఇబ్బందికరంగ ఉండేది. మరమ్మత్తు పనులు చేయడం వల్ల ఇక వర్షం కాలంలో భవనం కారక నానా అవస్థలు పడేది తప్పుతుందని కార్యాలయ సిబ్బంది తెలిపారు. కొత్త రంగు వేయడం వల్ల ప్రజాప్రతినిధులను, అధికారులకు ప్రజలకు భవనం ఎంతో ఆకట్టుకుంటుంది. ఎంపీడీవో విజయ లలిత మాట్లాడుతూ దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కార్యాలయ భవన మరమ్మత్తు పనులు చేశామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు.

పదో తరగతి మంచి భవిష్యత్తుకు పునాది

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పదో తరగతి మంచి భవిష్యత్తుకు పునాది అని, విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.బుధవారం కల్లూరు మండలం ఏ.గోకులపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో 100 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆదేశించారు.సి,డి గ్రేడ్ విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారిని బాగా చదివించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థులతో మాట్లాడి, ఎలా చదవాలి, మార్కులు ఎలా తెచ్చుకోవాలి అని కలెక్టర్ అవగాహన కల్పించారు.పబ్లిక్ పరీక్షలకు కేవలం 70 రోజుల సమయం మాత్రమే ఉందని, విద్యార్థులు అప్రమత్తం అయి, చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి రోజు వివిధ నిర్వహించే యూనిట్ టెస్ట్ ల్లో సమాధానాలు రాయలేని వాటిని పదేపదే చదివి, రాయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. వివిధ సబ్జెక్ట్ లలో సులభంగా ఎక్కువ మార్కులు ఎలా సాధించాలి అని చిట్కాలను చెప్పారు. ప్రతి ఒక విద్యార్థి కచ్చితంగా 85 శాతం మార్కులు తెచ్చుకోవాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.వంటగదిని కలెక్టర్ పరిశీలిస్తూ ఈరోజు మెనూ ప్రకారం ఏ భోజనం చేశారని కలెక్టర్ వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. వంటగదిని చాలా శుభ్రంగా ఉంచుకున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ముందుగా కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తున్నాం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ పథకాలతోపాటు స్త్రీ శక్తి పథకం అమలు చేయడమే కాకుండా, అవ్వాతాతలకు పెన్షన్ ముందుగానే పంపిణీ చేస్తున్నామని, వైసీపీ నేతలు రప్పారప్పా ఎంటీ, మీరు భయపిస్తే మేము భయపడాలా ఏపీ ప్రజలు చాలా తెలివి కలవారని సమయం వచ్చినపుడు తగిన బుద్ది చెప్పారని టీడీపీ కర్నూలుపార్లమెంట్ అధ్యక్షులు గుడిసె క్రిష్ణమ్మ అన్నారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్, జిల్లా ప్రదానకార్యదర్శి నాగరాజుయాదవ్, నాయకులు నాగేంద్రకుమార్, జేమ్స్, రవికుమార్, కైపా పద్మలతారెడ్డి, సత్రం రామకృష్ణ, తిరుపాల్‌బాబు, విక్రమసింగ్, ముంతాజ్‌బేగంలతో కలసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు బీసీలు రాజకీయ ఎదగడానికి టీడీపీ ఎంతో కృషిచేస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం 18 నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు చాలా సంతోషంగా, ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో దౌర్జన్యాలు అధికంగా ఉంటేవని, అప్పటి పాలకులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు, జైళ్లలో వేయడం జరిగిందని చంద్రబాబునాయుడు, అచ్చం నాయుడులను జైళ్లలో పెట్టారన్నారు. ప్రజలు అభద్రతా భావతంతో జీవనం సాగించారన్నారు. 2019 నుండి 2024 పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడటమే కాకుండా అభివృద్ధి 50 సంవత్సరాలు వెనక్కిపోయిందన్నారు. తిరిగి చంద్రబాబునాయుడు సీఎం కావడంతో మరలా పాలనను గాడిలో పెడుతున్నారని తెలిపారు. ఐదేళ్ల రాజదానిలేని రాష్ట్రంగా చేశారని విమర్శించారు. రాష్ట్రలో 100 శాతం ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కష్టపడిన కార్యకర్తలకు ఉత్తమ కార్యకర్త అవార్డు ఇచ్చామన్నారు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్లు మరో 15 సం ఎన్‌డీఏ పాలన కొనసాగాలన్నారు. నిత్యం ప్రజల్లో టీడీపీ నాయకులు ఉంటున్నారన్నారు. రాబోయో స్థానిక సంస్థల ఎన్నికలల్లో కూడా ప్రజలు ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కూటమి పార్టీలతోపాటు పార్టీలోని అందరూ కలసి పనిచేసి రాబోయో స్థానిక సంస్థల ఎన్నికలలో విజయభేరీ మోగిస్తామన్నారు.